గోపాలరావు గారికి ఒక్కగా నొక్క కూతురు అరుణ. మొగపిల్లలు లేరు కనుక అరుణకే చదువు చెప్పించాలని ఆయన కోరిక. ఉన్నది ఒక్క ఆడపిల్లే గనుక త్వరగా పెళ్ళి చెయ్యాలని వాళ్ళావిడ కోరిక. ఇద్దరి కోరికలు తీర్చవలసిన బాధ్యత అరుణమీద పడింది. ఇటు నాన్నగారి కోరికప్రకారం చదువు సాగిస్తూ, అటు అమ్మ తెచ్చిన సంబంధాలకు సమాధానం చెబుతూ వుండేది.

ఆ వేళ, రోజూ కంటె త్వరగా వచ్చింది అరుణ. అసలు ప్రతిరోజూ కాలేజీనుండి రావడమే తడవు నాన్నగారితో కలిసి బీచికో, సినిమాకో లేకపోతే బజారుకో పోవడం ప్రోగ్రాం. కాని, ఆ వేళ ఎవ్వరితోను మాట్లాడకుండ అరుణ తన గదిలోకి పోవడం గోపాలరావుగారికి ఆశ్చర్యం వేసింది. ఒక వేళ ఆవిడగాని ఏమన్నా అన్నారేమో ననుకుందామంటే, ఆయనకంటె వింతగా చూస్తూ నిలబడ్డారు ఆవిడ. అరుణ వైఖరి యిద్దరికి అర్థంకాలేదు. గదిలోనుండి అరుణ ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆయనకు కంగారుపుట్టి గదిలోకి వచ్చారు.

"ఏమమ్మా! అలా వున్నావూ?" అని వెనకనుండి అడిగేసరికి ఉలిక్కిపడింది అరుణ.

"ఏం లేదూ....మీరింకా బజారుకు బయలుదేరలేదా?"

"లేదు. నువ్వుకూడ వస్తావనే కూర్చున్నాను. ఏవో బట్టలు కొనాలన్నావుగా పద. వెడదాం."

"రేపు వెడదాం లెండి. ఇవాళ కొంచెం తలనొప్పిగా వుంది......"

"తిరిగితే అదే పోతుంది. పద" అని నాన్న అరుణను బలవంతంమీద తీసికొని వెళ్ళారు. రానంటే నాన్నగారు కష్టపెట్టుకొంటారని! వెళ్ళింది అరుణ. షాపులోకి అడుగు పెడుతూనే ఆగిపోయింది అరుణ. ఆయన కూడ వుండడంచేత లోపలికి వెళ్ళక తప్పింది కాదు.

"ఒరేయ్, బాక్! మీ మామగారు వచ్చారురా!" అన్నారు ఎవరో.

"మా ఆవిడ కూడా వచ్చిందేమో చూడరా!" అంది రెండో గొంతుక. అటువంటి మాటలు వినలేక బయటికి వచ్చేసింది అరుణ. గోపాలంగారు మాత్రం కావలసిన టవల్సు, రుమాళ్లు కొని బయటకు వచ్చారు.

"అప్పుడే వచ్చేశావేం తల్లీ! చీరలు కావాలన్నావుగా చూశావా? చూడు పోనీ" అన్నారు.

"ఇప్పుడు చూడను నాన్నా! పదండి పోదాం" అంది. ఇద్దరూ కలిసి యింటికి వచ్చేశారు. దారి పొడుగునా ఏవో కారుకూతలు వినబడుతూనే వున్నాయి. తనను కాదన్నట్లు ప్రవర్తించింది అరుణ. ఇంటిదగ్గర అమ్మ చీరలేమీ తేనందుకు విసుక్కొంది.

★

రాత్రి భోజనాలయ్యాక తండ్రీ కూతుళ్ళు పిచ్చాపాటి మాట్లాడుకోవడం అలవాటు.

"సాయంత్రం అంత త్వరగా వచ్చేశావేమమ్మా! ఎప్పుడూ గంట, రెండు గంటలూ......" అన్నారు.

"అక్కడ వున్నవాళ్ళను చూస్తే ఉండ బుద్ధి లేదు నాన్నా......."

"ఎవరున్నారు, కొట్టువాడేగా! ఇద్దరు ఆడవాళ్ళున్నారు. ఒక ముసలమ్మ. ఎవరో యిద్దరు పిల్లలు."

"వాళ్ళ మాటలు విన్నారా?"

"లేదు. ఆ ముసలమ్మ మాత్రం చీర నాణ్యమయింది చూసి పెట్టమని అడిగింది. నేను టవల్సు చూస్తుంటే ఆ పిల్లల్లో ఒకడు "మామగారూ! యివి తీసికోండి. మంచివి" అన్నాడు. రెండవవాడు నిజమన్నాడు. నేను తేరిపార చూసేటప్పటికి ప్రక్కకు తప్పుకున్నారు. పిరికిపందలు నాతో సరసాలాడుదామనుకున్నారు"

"నిజంగా పిరికిపందలే. ఎదురుగా వచ్చి మాట్లాడేశక్తి లేకో, ధైర్యం చాలకో అగోడ చాటునుండి, స్తంభాల వెనకాలనుండి అడ్డమైన కారుకూతలు కూస్తారు.

## నెలే!

ఇంటి యజమాని గదిలో అద్దెకున్న ఆసామీని పిలిచి యిలా అన్నాడు:

"చూశావా, ఇల్లంతా యెలా ధ్వంసం చేసేశావో. ఆ గోడల గారంతా ఊడిపోతున్నది. పైనంతా బూజు పట్టింది. నెలలనుండీ బూజు దులపకుండా ఉన్నట్టుంచి యెలా కాపురం చేస్తున్నావయ్యా?"

"ఆ! నేను వచ్చి నెలే కాదూ అవుతా!" అన్నాడు అద్దెకున్న ఆసామీ.

"ఏమిటీ....వాళ్ళు మీ కాలేజీవాళ్ళా? నేనప్పుడే అనుకొన్నాను ఆ ఘటాలేనని. చదువుకొన్నవాళ్ళంటారు గాని, వాళ్ళకంటె ఎవరయినా నయమే."

"నిజమే నాన్నా! ఊరికే డబ్బు దండగకు చదువుకుంటున్నారే గాని చదువుకోసం గాదు. మంచి, మర్యాద నేర్పరుగా నాన్నా! కాలేజీలో అందుచేత అలా ప్రవర్తించారు."

"మామగారూ! అని సంబోధించారు. ఏమిటో సంగతి. అక్కడ వుండగా చెప్పివుంటే కసుక్కొనేవాడినిగా."

"ఇప్పుడయినా మించినదేమీ లేదు. రేపొకసారి వచ్చి కనుక్కోండి."

"నేను రావడం కాదు. నువ్వే వాళ్ళను మనింటికి పిలు. తగిన గుణపాఠం నేర్పాలి."

"ఎలా నాన్నా...."

"నే చెబుతాగా...." అన్నాడు గోపాలరావుగారు.

మరునాడు కాలేజికి కొంచెం ముందుగానే వెళ్ళింది అరుణ. తనకంటె ముందే వచ్చేశారు వాళ్లు. యథాప్రకారం కూతలు మొదలెట్టారు ఆ జంట స్నేహితులు. క్లాసుకు బయలుదేరే సమయానికి ఆ జంట అరుణకు ఎదురయింది. ఎక్కడలేని ధైర్యం తెచ్చుకొని...."చూడండి. సాయంత్రం మా యింటికి పార్టీకి రావాలి" అంది. అమ్మాయి తమతో మాట్లాడడమే పదివేలనుకొన్న వాళ్ళిద్దరు ఒప్పుకొన్నారు. ఎందుకని ఒక్కరూ ప్రశ్నించక

## గతం గతం

★

ఒక యువకుడు తనతో విసిగివున్న ప్రేయసితో యిలా అన్నాడు:

"ఏమి ఆలోచిస్తున్నావు ప్రేయసీ!"

"ఆ—ఏమీ లేదు" అందామె.

"పోనీ నా గురించి ఆలోచించకూడదూ?" అన్నాడతడు.

"ఆ ఆలోచన నేదో అయే పోయిందిగా" అందామె విసుగ్గా.

లేదు. ఎప్పుడు సాయంత్రమవుతుందా అనే కూర్చున్నారు.

★

సాయంత్రమవగానే స్నేహితు లిద్దరూ టిప్ టాప్ గా మేకప్పయి అరుణగారింటికి వెళ్ళారు. ఇల్లు యిదివరకే కనుక్కోవడం చేత అసలు టైం కన్న ముందుగానే వచ్చేశారు. గోపాలరావుగారు యింట్లోనే వున్నారు. స్వయంగా ఆహ్వానించారు.

"రావోయి....అల్లుడా" అని పిలిచేటప్పటికి యిద్దరి గుండెల్లోను రాయి పడింది. ఎలాగో గుండె దిక్కపట్టుకొని లోపలికి వచ్చారు.

"అప్పన్నా....అల్లుడు వేడి వేడి ఆశయాలతోను, ఆవేశాలతోను వచ్చాడు. కొంచెం చల్లారిన టీ పట్టుకొనిరా" అని కేక వేశారు. ఆ మాటలు వినేటప్పటికి, స్నేహితు లిద్దరికీ ముచ్చెమటలు పోశాయి. అంతలోకే అరుణ వయ్యారంగా వచ్చి కూర్చుంది.

"ఏం నాయనా అమ్మాయికి నువ్వు నచ్చావుగా. ఏదో దానికి యిష్టమైన వాళ్ళనే చెయ్యాలని నా సంకల్పం. మీ వాళ్ళ అడ్రసు చెబితే, త్వరలో ముహూర్తం పెట్టమని వ్రాస్తాను. అడ్రసు చెప్పు......నాయనా" అన్నారు. జంట స్నేహితుల నోటికి తాళం పడిపోయింది. అరుణ నాన్నగారు అంత ఘటికుడని వాళ్ళకు తెలియదు. పిల్లికి చెలగాటం, ఎలక్కి ప్రాణసంకటంలాగ వుంది వాళ్ళపని....

"పోనీ, నువ్వు చెప్పవోయి. మీ ఫ్రెండు సిగ్గుపడుతున్నాడు."

"నా కేమీ తెలియదండీ...."

"అప్పుడు మరి. ఆడపిల్లలను వెక్కిరించడం మట్టుకు బాగా తెలుసు. నన్ను మామగారిని చేసికోవా లనుకొన్నావుగా....అలానే పిలిచావు కూడాను....ఇప్పుడు నిజంగా చేసుకోమని అడుగుతూంటే వెనకాడడం దేనికి...."

"ఊరికే సరదాగా అన్నాగాని మీరు సీరియస్ గా తీసికొంటారనుకోలేదు."

"నేనూ సరదాగానే అడుగుతున్నాను. అరుణను చేసికొంటావా?" అని. ఆ మాటలకు ఏమీ మాట్లాడలేకపోయారు.

"మాట్లాడరేం!...."

"అది పెద్దవాళ్లు నిశ్చయించాలండీ!"

"ఇది పిల్లలు నిర్ణయించవలసినదా. ఎవరిని ఎలా పిలవాలో, ఆడవాళ్ళను ఎలా మోసం చెయ్యాలో, తెలిశాక మామ అని పిలిచినందుకు సంకోచిస్తూ పిల్లనిస్తానంటే వెనకాడ్డం దేనికి? అంత భయమున్నవాడివి పిలవడం దేనికి. ఇటువంటి పనులు మాత్రం ఎప్పుడూ చేయకు. ఇలాంటి చిక్కులో నే పడతావు....జాగ్రత్త" అన్నారు.

"కుర్రతనం చేష్టలవల్ల చేశామేమో క్షమించండి."

"క్షమించడానికేముంది. నువ్విలా అన్నావని అమ్మాయి చెప్పింది. షాపులో నేకూడా విన్నాను. ఒకవేళ యిష్టమేమోనని అడగడానికి పిలిచాను."

"తప్పను ఒప్పుకుంటున్నాము గదండీ. మాకు శలవిస్తే మేము వెళ్ళివస్తాం" అన్నారు జంట ఒక్కసారిగా.

"ఉండండి. పాపం యిందాక చల్లారిన టీ తాగలేక తాగారు. ఇప్పుడు కొంచెం వేడి వేడి టీ మీ సోదరి యిస్తుంది, తాగి మరీ వెళ్ళాలి." అలాగేనని చెప్పి అరుణ యిచ్చిన టీ తాగేటప్పటికి పాత నిషా కాస్తా వదలిపోయింది. బ్రతుకుజీవుడా అని యింటిముఖం పట్టారు జంటస్నేహితులు.

"పిరికిపందలు......."

"ఎవరు నాన్నా...."

"వాళ్ళేనమ్మా" అని జంటస్నేహితులను చూపించారు గోపాలరావుగారు. ★




చర్మబాధలకన్నిటికీ


సైబాల్

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, పొంటిమలు, తామర, కాళ్ళపగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధి పొందినది:

రమణీస్ బేబి గ్రైప్




తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్,

బరంపురం (గంజాం), బొంబాయి.